నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

బుధవారం 18 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 18, 2023

ADILABAD

పేజీలు : 12
PAGES

## సెల్ఫీ విత్ కార్.. ఓట్ ఫర్ ఐకేఆర్..

- నిర్మల్‌లో మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి వినూత్న ప్రచారం
- ప్రారంభించిన యువ నాయకురాలు అల్లోల దివ్యాగౌతంరెడ్డి
- కారుతో సెల్ఫీ తీసుకొని విస్తృతంగా ప్రచారం చేయాలని సూచన

-8లో..



నిర్మల్ అర్బన్ : ప్రచార రథం వద్ద మంత్రి అల్లోల, కుటుంబ సభ్యులు

జందాపూర్ ఎక్స్ రోడ్ నుంచి భోరజ్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న



# ప్రచార హోరు

## ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో దూసుకెళ్తున్న బీఆర్ఎస్



బోథ్‌లో నిర్వహించిన బైక్ ర్యాలీలో అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్

- కార్యకర్తల సమావేశాల్లో పాల్గొన్న అభ్యర్థులు
- జోగు రామన్న, అనిల్ జాదవ్‌కు ప్రజల బ్రహ్మరథం
- భారీ బైక్ ర్యాలీలు
- పార్టీ పథకాలు, మ్యానిఫెస్టోపై ప్రచారం

**ఆదిలాబాద్, బోథ్ బీఆర్ఎస్** అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. భారీ ర్యాలీలు, కార్యకర్తలు, నాయకులతో సమావేశాలు, సభలు నిర్వహిస్తూ హోరెత్తిస్తున్నారు. సీఎం కేసీఆర్ బీ-ఫామ్స్ అందించిన వెంటనే క్యాంపెయిన్‌ను ముమ్మరం చేశారు. స్థానికంగానే ఉంటూ పల్లె, పట్టణం అనే తేడా లేకుండా తిరుగుతున్నారు. గడప గడపకూ వెళ్తూ ఓటర్లతో మమేకం అవుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. బీఆర్ఎస్ సర్కారు తొమ్మిదిన్నరేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. తాజాగా మంగళవారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న నియోజకవర్గంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బోథ్‌లో నియోజకవర్గ ఇన్‌చార్జి నగేశ్‌తో కలిసి అనిల్ జాదవ్ సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు.

*- ఆదిలాబాద్, అక్టోబర్ 17(నమస్తే తెలంగాణ)*

.. 8లో

### ఇగ, గ్యాస్ పొయ్యిపై వంట జేస్త..



లక్ష్మణచాంద, అక్టోబర్ 17 : నాపేరు గుర్రం సుశీల. మాది లక్ష్మణచాంద మండలంలోని పీచర. సిలిండర్ ధర రూ.400 ఉన్నప్పుడు గ్యాస్ పొయ్యిపై వంట చేసిన. కేంద్ర సర్కారోళ్లు వంట గ్యాస్ ధర పెంచుతుండడంతో సిలిండర్ వాడకుండా మూలకేసిన. రూ.1100 అయ్యే సరికి కట్టెల పొయ్యిపైనే వంట జేస్తున్న. పొగ రాంగ, కండ్లు మండంగ, ఇల్లంత పొగచూరంగ వంట జేస్తున్న. ఇగ సుట్టాలొస్తే మా గోస చెప్పరాకుండా ఉంది. సీఎం కేసీఆర్ సారు మా బాధలు చూసి, రూ.400లకే గ్యాస్ మొద్దు ఇస్త అంటున్నడు. మల్ల మూలకేసిన గ్యాస్ పొయ్యిని బయటకు తీసి వంట జేసుకుంటా.




## కేసీఆర్ సర్కారొస్తే.. కట్టెల పొయ్యికి రాంరాం..

# ₹400

## గ్యాస్ సిలిండర్ ధర తగ్గింపు ప్రకటనపై హర్షాతిరేకాలు

- అర్హులైన నిరు పేదలకు బీఆర్ఎస్ బంపర్ బొనాంజా
- మ్యానిఫెస్టోలో పేర్కొనడంపై పేదలు, సామాన్యుల సంతోషం

-2లో..

"**అంతర్జాతీయ విపణిలో** ముడిచమురు ధరలు తగ్గినా.. కేంద్రం పట్టించుకోకుండా అడ్డగోలుగా వంట గ్యాస్ ధర పెంచుతోంది. ఫలితంగా కట్టెల పొయ్యి పెట్టుకునే పరిస్థితి దాపురించింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని అర్హులైన కుటుంబాలకు, అక్రిడేటెడ్ జర్నలిస్టులకు ఒక్కో వంటగ్యాస్ సిలిండర్ రూ.400లకే ఇవ్వాలని నిర్ణయించాం.'' అని తాజాగా హుస్నాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ ఉద్ఘాటించారు. పదేండ్ల క్రితం రూ.400 ఉన్న సిలిండర్‌ను కేంద్రం క్రమంగా పెంచుతూ దాదాపు రూ.1100 చేసింది. సామాన్యులు గ్యాస్ కొనుగోలు ఆపేసి, కట్టెల పొయ్యి వాడడం మొదలు పెట్టారు. పేదల బాధలు గుర్తించిన సీఎం కేసీఆర్ భారం తగ్గించడానికి గ్యాస్ ధరను రూ.400 ఇస్తామని మ్యానిఫెస్టోలో పేర్కొన్నారు. దీంతో పేదలు, సామాన్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ సర్కారు పేదల పక్షాన నిలుస్తోందని, గులాబీ పార్టీతోనే న్యాయం జరుగుతోందని పేదలు భావిస్తున్నారు.

*- మంచిర్యాల, అక్టోబర్ 17(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*